సాక్షి 24|7
అనంతపురం
ఆదివారం 27-8-2017

జై జై గణేశా..

అనంతపురంలోని పాతూరు అమ్మవారిశాలలో కొలువుదీరిన గణనాథుడు



జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి సందడి నెలకొంది. వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుల వీక్షణకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతున్నారు. సందేశాత్మక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

8,9లో

పీటముడి

హెచ్చెల్సీకి నీటి విడుదల సందిగ్ధం

- నేడు టీబీ డ్యాం అధికారుల సమావేశం
- జిల్లాలో పూర్తిగా అడుగంటిన తాగునీటి ప్రాజెక్టులు
- ఎంపీఆర్, సీబీఆర్‌లో చుక్కనీరు కరువు
- మరో 20 రోజుల్లో అడుగంటనున్న పీఏబీఆర్
- తీవ్రమవుతున్న తాగునీటి సమస్య

2లో

పీటముడి


చుక్క నీరు లేని హెచ్చెల్సీ

సాక్షిప్రతినిధి, అనంతపురం:

తాగునీటి ప్రాజెక్టులు అడుగంటినా ప్రభుత్వం చొరవ తీసుకోవడం లేదా? ఎంపీఆర్, సీబీఆర్ తరహాలో పీఏబీఆర్‌లోనూ నీరు అడుగంటనుందా? ఇదే జరిగితే 'అనంత' తాగునీటి సంక్షోభంలో చిక్కుకోనుందా? తాజా పరిణాలు నిశితంగా పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోంది. సాగునీరు పక్కనపెడితే కనీసం తాగునీటి విషయంలోనూ ప్రభుత్వం ముందుచూపు లేకుండా వ్యవహరిస్తోంది. తుంగభద్ర డ్యాంలో సరిపడా నీరున్నా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించడంలో ఘోరంగా విఫలమవడం విమర్శలకు తావిస్తోంది.

హెచ్చెల్సీపై ఆధారపడి 'సీమ'లోని అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో 2.84లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే తుంగభద్ర బోర్డు మాత్రం 32.5టీఎంసీలలో ఏటా సగటున 22 టీఎంసీలు మాత్రమే కేటాయిస్తోంది. ఈ కేటాయింపులు కూడా సక్రమంగా అందడం లేదు. దీంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విడుదల చేసే నీరు తాగునీటి అవసరాలకు కూడా సరిపోని పరిస్థితి. ఈ క్రమంలో 'అనంత' సాగునీటి అవసరాలు తీర్చేందుకు టీబీడ్యాం నుంచి కేసీ కెనాల్(కర్నూలు–కడప కెనాల్)కు దక్కాల్సిన 10టీఎంసీలను హెచ్చెల్సీ ద్వారా మళ్లించేలా జీఓ జారీ చేశారు. దీంతో 42.5టీఎంసీలు హెచ్చెల్సీకి టీబీ బోర్డు కేటాయించాలి. ఈ కోటా నీళ్లు దక్కించుకునేలా ప్రభుత్వం చొరవ చూపాల్సి ఉంది. అయితే కేటాయింపులు సంగతి పక్కనపెడితే తాగునీటి అవసరాలకు కూడా నీరు తెప్పించలేకపోతుండటం గమనార్హం.

ప్రభుత్వ వైఫల్యంతోనే తాగునీటి సమస్య

హెచ్చెల్సీపై ఆధారపడి పీఏబీఆర్, సీబీఆర్‌లతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు ఉన్నాయి. ఏటా జూలైలో టీబీ డ్యాంకు హెచ్చెల్సీ నుంచి నీరు విడుదల చేస్తారు. ఈ ఏడాది ఆగస్టు ముగుస్తున్నా నీటి విడుదల ఊసే కరువయింది. దీంతో సీబీఆర్(చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)లో పూర్తిగా నీరు అడుగంటింది. ఎంపీఆర్ (మిడ్‌పెన్నార్‌డ్యాం)లో అదే పరిస్థితి. పీఏబీఆర్‌లో ఒక టీఎంసీలోపే నీరుంది. మరో 20–30రోజుల్లో ఈ నీరు అడుగంటనుంది. ఇప్పటికే సీబీఆర్ పరిధిలో ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలకు తాగునీటి సమస్య ఉత్పన్నమైంది.

గతేడాది కంటే సమృద్ధిగానే డ్యాంలో నీటి నిల్వ

గతేడాది ఈ సమయానికి టీబీ డ్యాంలో 52.703 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జూలైలో ఐఏబీ సమావేశం నిర్వహించి 23.1 టీఎంసీలు కేటాయించారు. ఇందులో 8.5టీఎంసీలు తాగునీటికి, 14.6టీఎంసీలు సాగుకు కేటాయించారు. ప్రస్తుతం డ్యాంలో 53.775 టీఎంసీలు ఉండగా.. 4300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా కనీసం తాగునీటికి కూడా నీటిని విడుదల చేయలేదు.

మంత్రులు, జిల్లా యంత్రాంగం ఘోర వైఫల్యం

'అనంత'కు తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్, హెచ్చెల్సీ ఎస్ఈ టీబీ బోర్డుకు కొద్దిరోజుల కిందట విజ్ఞప్తి చేశారు. అయితే బోర్డు అధికారులు కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆధారపడి విడుదల చేస్తామని చెప్పారు. ఇటీవల కర్ణాటక సీఎం సిద్ధరామయ్య టీబీబోర్డు అధికారులతో సమావేశమయ్యారు. సమావేశం తర్వాత కూడా నీరు విడుదల చేయలేదు. కర్ణాటకలో వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది ఎలాగైనా కర్ణాటకలోని ఆయకట్టుకు నీరిచ్చి పంటలు పండించాలనే యోచనలో అక్కడి ప్రభుత్వం ఉంది. అనంత తాగునీటి అవసరాలకు నీరు విడుదల చేస్తే కర్ణాటక రైతులు చౌర్యానికి పాల్పడుతారని, అందుకే నీరు విడుదల చేయలేదని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే సకాలంలో నీరు విడుదల చేయించడంలో ఇటు జిల్లా యంత్రాంగంతో పాటు మంత్రులు కూడా ఘోర వైఫల్యం చెందారు. హెచ్చెల్సీపై ఆధారపడి 40వేల ఎకరాల్లో వరిసాగు చేస్తారు. ఇందులో సింహభాగం మంత్రి కాలవ ప్రాతినిథ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గంలోనే ఉంది. అయినప్పటికీ ఆయన స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ నెల 30న ఐఏబీ సమావేశం జరుగనుంది. ఆ సందర్భంగా నీటి విడుదల తేదీని ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా ఆదివారం టీబీ డ్యాం అధికారులు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. సమావేశంలో మంత్రి కాలవ కూడా పాల్గొననున్నారు. వచ్చే నెల 2న హెచ్చెల్సీకి నీటిని విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

బీసీల రిజర్వేషన్లకు ఉద్యమిద్దాం

- రిజర్వేషన్ల పరిరక్షణ సమితి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నాగరాజు

అనంతపురం రూరల్:

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి కన్వీనర్ జి.నాగరాజు పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రజాసంఘాలు, బీసీ సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్పొరేట్ మాయలో పడి రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిని అవలంబిస్తూ అగ్రవర్ణాలకే ఉద్యోగాలను కట్టబెడుతున్నారన్నారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1.42లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రైవేట్ రంగంలో సైతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. విద్య, వైద్యంలో 50శాతం రాయితీ కల్పించాలన్నారు. రిజర్వేషన్లను కాలరాస్తే ప్రభుత్వాలపై తిరుగుబాటు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 9న జిల్లా పరిషత్ హాల్‌లో నిర్వహించే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీసీ జనసభ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, కుల సంఘాల నాయకులు మలికార్జున, బాలరాజు, నిసార్, బాబాఫకృద్దీన్, చామలూరు రాజగోపాల్, పసలూరి ఓబిలేసు, శివానంద, లింగమయ్య, నిమ్మల నాగరాజు, మహబుబ్‌బాషా, రామక్రిష్ణ, నాగార్జున, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బాదుడు

ఫ్లెక్సిబుల్ ఫెయిర్ పేరుతో అదనపు చార్జీలు



అనంతపురం న్యూసిటీ: రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) దూర ప్రాంతాలకు నడుపుతున్న సర్వీసుల్లో పండుగ పూట టికెట్ చార్జీలు భారీగా పెంచింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే టికెట్ ధర పెంచుతారు. అయితే అది మాటల వరకే పరిమితమైంది. రెగ్యులర్ సర్వీసుల్లోనూ టికెట్‌పై 50 శాతం మేర అదనంగా దండుకోనుంది. ఇదేమని అడిగితే 'పండుగ పూట మామూలే కదా' అని అంటోంది. అనంతపురం రీజియన్‌లోని 13 డిపోల నుంచి రెగ్యులర్ సర్వీసులు కాక 80 స్పెషల్ బస్సులు తిప్పనున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తిరుపతి, విజయవాడ, నెల్లూరు ప్రాంతాలకు అధిక సర్వీసులు పంపనున్నారు. అందుకోసం పలు ప్రాంతాల సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ఫ్లెక్సిబుల్ ఫెయిర్ పేరుతో రెగ్యులర్ సర్వీసుల్లోనూ అదనంగా డబ్బులు వసూలు చేయనున్నారు.

పండుగ సీజన్‌లో మామూలే..

రెగ్యులర్ సర్వీసుల్లో సాధారణ ధర మాత్రమే కేటాయించాం. స్పెషల్ సర్వీసుల్లో మాత్రం వన్ అండ్ ఆఫ్ ధర (టికెట్ ధరకు అదనంగా) వసూలు చేస్తాం. పండుల సీజన్‌లో మామూలే.

వివిధ ప్రాంతాలకు వెళ్లే స్పెషల్ బస్సుల టికెట్ ధరలు ఇవే...

సర్వీసు	రెగ్యులర్ సర్వీసు ధర	స్పెషల్ ధర
హైదరాబాద్	రూ. 473	రూ. 682
చెన్నై	రూ. 550	రూ. 807
బెంగళూరు	రూ. 320	రూ. 459
బెంగళూరు(ఎక్స్‌ప్రెస్)	రూ. 232	రూ. 330
విజయవాడ	రూ. 620	రూ. 900
తిరుపతి(ఎక్స్‌ప్రెస్)	రూ. 281	రూ. 409

పాతకక్షలు ఒకరిని పొట్టన పెట్టుకున్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ విషయంలో తలెత్తిన వివాదం సీపీఐ యల్లనూరు మండల కార్యదర్శి రామేశ్వరయ్య హత్యకు దారి తీసింది. అడ్డొచ్చిన భార్య సులోచనపై ప్రత్యర్థులు వేటకొడవళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.

భగ్గుమన్న పాతకక్షలు

- దుగ్గుపల్లిలో దారుణం..
- సీపీఐ మండల కార్యదర్శి హత్య
- అడ్డొచ్చిన భార్యపైనా వేటకొడవళ్లతో దాడి


మృతి చెందిన రామేశ్వరయ్య (ఫైల్)

యల్లనూరు: దుగ్గుపల్లికి చెందిన రామేశ్వరయ్య (63) తన పొలంలోని బోరు బావికి విద్యుత్ కనెక్షన్ విషయంలో పక్క పొలం యజమాని కల్లూరు శివారెడ్డికి మధ్య శుక్రవారం గొడవ జరిగింది. దీంతో శివారెడ్డి మరో నలుగురు సహాయంతో వెళ్లి రామేశ్వరయ్య, ఆయన భార్య సులోచనలపై కొడవళ్లతో హత్యాయత్నం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన గ్రామానికి చేరుకుని గాయపడ్డ ఇద్దరినీ తాడిపత్రి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురానికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ రామేశ్వరయ్య శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. భార్య సులోచన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కల్లూరు శివారెడ్డి, మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు. గతంలో శివారెడ్డి, రామేశ్వరయ్య కుటుంచాల మధ్య పాత కక్షలు ఉన్నాయన్నారు. శివారెడ్డి తండ్రి శ్రీరామిరెడ్డి హత్య కేసులో రామేశ్వరయ్య ప్రధాన నిందితుడుగా ఉన్నట్లు సమాచారం.

మామా కోడళ్లపై హత్యాయత్నం


చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మ

గార్లదిన్నె: బూదేడులో శుక్రవారం ఓ మహిళ, ఆమెకు వరుసకు మామ అయిన వృద్ధుడిపైన ఓ యువకుడు హత్యాయత్నం చేశాడు. పోలీసులు తెలిపిన మేరకు.. ఈశ్వరమ్మ, హనుమంతు దంపతులు. హనుమంతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈశ్వరమ్మ కూలి పని చేసుకుంటూ కుమారుడు, కుమార్తెను పోషించుకుంటోంది. వీరి ఇంటి పక్కన నాగేంద్రయ్య అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. వీరి మధ్య కొంతకాలంగా స్థలం విషయంలో గొడవ జరుగుతోంది. ఈ క్రమంలో వినాయక చవితి పండుగ రోజు నాగేంద్రయ్య కుమారుడు సంగప్ప అనే యువకుడు ఈశ్వరమ్మ,కు వరుసకు మామ అయిన వెంకటేష్‌తో ఇంటి వద్ద స్థలం విషయంలో గొడవ పడి అతడిని గాయపరిచాడు. విడిపించడానికి వచ్చిన ఈశ్వరమ్మపై కొడవలితో దాడి చేశాడు. మెడ భాగంలో తీవ్రగాయమైంది. ఈశ్వరమ్మ, వెంకటేష్‌లను కుటుంబ సభ్యులు 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ ప్రదీప్‌కుమార్ శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించి, సంగప్ప, నాగేశ్వరమ్మలపై కేసు నమోదు చేశారు.

పండుగ పూట విషాదం

- రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం
- అన్న మృతిని తట్టుకోలేక చెల్లెలు ఆత్మహత్యాయత్నం


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మృతుడి చెల్లెలు (ఇన్‌సెట్) మృతి చెందిన సందీప్‌కుమార్

మడకశిర : మడకశిరలో శుక్రవారం వినాయక చవితి రోజు విషాదం చోటు చేసుకుంది. పట్టణంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం డిప్లొమా చదువుతున్న సందీప్‌కుమార్ (19) కేఎస్ ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల్లోకెళితే... మడకశిరకు చెందిన ప్రకాష్ 108 వాహనంలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతని కుమారుడు సందీప్‌కుమార్ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం డిప్లొమో చదువుతున్నాడు. వీరు పట్టణంలోని చర్చికాం పౌండ్‌లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వేడుకల్లో సందీప్‌కుమార్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాడు. కార్యక్రమం పూర్తయిన తర్వాత సందీప్‌కుమార్ ద్విచక్ర వాహనంలో ఇంటికి బయల్దేరాడు. కళాశాల గేట్ నుంచి రోడ్డుపైకి రాగానే పావగడ నుంచి తుమకూరుకు వెళ్లే కేఎస్ ఆర్టీసీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలైన సందీప్‌కుమార్‌ను కళాశాల సిబ్బంది, విద్యార్థులు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే సందీప్‌కుమార్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. సందీప్‌కుమార్ మృతిని తట్టుకోలేని చెల్లెలు బ్లెస్సీ (18) బ్లేడుతో చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఎస్ఐ లింగన్న సంఘటన స్థలాన్ని పరిశీలించి, స్థానికులను విచారించారు. కేఎస్ ఆర్టీసీ బస్సును మడకశిర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కళాశాల గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్ వేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ప్రజలు చర్చించుకోవడం కనిపించింది.

డెంగీతో విద్యార్థిని మృతి


త్రిష (ఫైల్)

రాయదుర్గంరూరల్: మండలంలోని 74 ఉడేగోళం గ్రామానికి చెందిన త్రిష (6) అనే ఒకటవ తరగతి విద్యార్థిని డెంగీ జ్వరంతో మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన హరిజన రత్నమ్మ, నింగప్ప దంపతుల కుమార్తె త్రిషకు జ్వరంగా ఉండంతో కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రిలో నాలుగు రోజులు అక్కడే చికిత్స చేశారు. రక్తకణాలు తక్కువగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడా నాలుగు రోజులు చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

పండుగకు వచ్చి పరలోకాలకు..


మృతి చెందిన ప్రతాప్(25)

పుట్టపర్తి అర్బన్: పొట్ట కూటి కోసం వలస వెళ్లి.. వినాయక చవితిని స్వగ్రామంలో చేసుకుందామని వచ్చిన కూలీని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. పుట్టపర్తి రూరల్ ఇన్‌చార్జి ఎస్ఐ రాజశేఖరరెడ్డి, ఏఎస్ఐ ప్రసాద్, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. కొట్లపల్లికి చెందిన పెద్దన్న, మణెమ్మ దంపతుల పెద్ద కుమారుడు నరిగెప్పగారి ప్రతాప్ (25) బెంగళూరులో టైల్స్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడానికి స్వగ్రామం కొట్లపల్లికి వచ్చాడు. శుక్రవారం గణపతి పూజ అయిన అనంతరం భోజనం ముగించుకుని బుగ్గపల్లిలో రైతు వద్ద తనకు రావాల్సిన కూలి డబ్బు తెచ్చుకునేందుకు వెళ్లాడు. అక్కడ పని చూసుకుని బైక్‌పై తిరిగి వస్తుండగా బుగ్గపల్లి సమీపంలోని మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గోతిలోకి దూసుకెళ్లాడు. పెద్ద బండరాయిపై ఎగిరిపడిన ప్రతాప్ అక్కడికక్కడే మృతి చెందాడు. 'ఏ పని చెప్పినా ఇట్టే చేసిపెట్టేవాడని.. ఇద్దరి పని ఒకడే చేసే వాడని.. చిన్న వయసులోనే మాకు దూరం చేశావా దేవుడా.. అని కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

చిరుతల దాడుల్లో రెండు పశువుల మృత్యువాత

కుందుర్పి: మండలంలోని వేర్వేరు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన చిరుతల దాడుల్లో రెండు పశువులు మృత్యువాతపడ్డాయి. బాధితులు తెలిపన మేరకు... కెంచంపల్లిలో చిరుతదాడిలో బోడిపాలయ్యకు చెందిన ఒక ఆవు చనిపోగా.. మరో లేగదూడ గాయపడింది. కొత్తపల్లిలో ఒక దూడపై చిరుత దాడిచేసి చంపినట్లు రైతులు తెలిపారు. జంబుగుంపల, బెస్తరపల్లి పంచాయతీల్లో ఏడాది కాలంగా 12 పశువులు, 6 మేకలను చిరుతలు పొట్టన పెట్టుకొన్నా అటవీశాఖ వారు నేటికీ పరిహారం ఇవ్వలేదని బాధితులు తెలిపారు.

చిరుత దాడిలో దూడ...


చిరుతదాడిలో మృతి చెందిన దూడ

వజ్రకరూరు: గూళ్యపాళ్యంలో శుక్రవారం అర్ధరాత్రి చిరుత దాడి చేసి దూడను చంపేసింది. రైతు కురుబ నాగేంద్ర తన ఇంటి వద్ద దూడను తాడుతో కట్టేసి ఉంచాడు. సమీపంలో ఉన్న కొండలో నుంచి చిరుత వచ్చి దూడపై దాడి చేసి చంపేసింది. బయట నుంచి శబ్దం రావడంతో రైతు బయటకు వచ్చి చూడగా అప్పటికే దూడ మృతి చెంది ఉండటాన్ని గమనించాడు. చుట్టు పక్కల గమనించగా కొండ వైపు చిరుత వెళ్లినట్లు గమనించాడు. దూడ మృతితో రైతుకు రూ.30 వేల వరకు నష్టం వాటిల్లింది. శనివారం వజ్రకరూరు ఎస్ఐ జనార్దన్ నాయుడు, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఫారెస్టు రేంజర్ డేవిడ్, సెక్షన్ ఆఫీసర్ నాగభూషణం, బీట్ ఆఫీసర్లు పరమేశప్ప, చంద్రశేఖర్ తదితరులు అక్కడకు చేరుకుని దూడ మృతదేహాన్ని పరిశీలించారు. కొంతమంది అధికారులు అక్కడే ఉండి చిరుత జాడ కోసం గాలిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతి

రాయదుర్గంరూరల్: మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బసవరాజు (13) బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. గుమ్మగట్ట మండలం మారెంపల్లికి చెందిన కురుబ హనుమంతప్ప ఇంటికి కర్ణాటకలోని కురుగోడుకు చెందిన నాగరాజు, బసవరాజు మారెమ్మ పండుగకు వచ్చారు. ఆరోగ్యం బాగలేకపోవడంతో ద్విచక్రవాహనంపై ముగ్గురూ రాయదుర్గం వచ్చి వైద్యపరీక్షల అనంతరం తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. 74 ఉడేగోళం వద్ద ఎదురుగా వచ్చిన లగేజీ ఆటో వేగంగా వచ్చి ఢీకొనడంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. హనుమంతప్ప, బసవరాజు, నాగరాజులను మెరుగైన వైద్యం కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో హనుమంతప్ప మృతిచెందాడు. విమ్స్‌లో చికిత్స పొందుతూ బసవరాజు మృతి చెందినట్లు కుటుంబసభ్యులు శనివారం తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

'నవరత్నాలు'తో పేదలకు ప్రయోజనం

- పథకంపై ఊరూవాడా ప్రచారం చేయండి
- అన్ని వర్గాలకు అన్యాయం చేసిన చంద్రబాబు
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తిప్పేస్వామి



ప్రసంగిస్తున్న సమన్వయకర్త డాక్టర్ తిప్పేస్వామి

మడకశిర: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ మేలు జరుగుతుందని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద వక్కలిగ భవనం ఆవరణలో నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ నవరత్నాల సభ నిర్వహించారు. ఈ సభకు పార్టీ సమన్వయకర్త డాక్టర్ తిప్పేస్వామి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్రకు నవరత్నాలు బాటవేస్తాయని తెలిపారు. ఈ మూడేళ్ల చంద్రబాబుపాలనలో ఏ ఒక్క వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. వైఎస్ జగన్ సీఎం అయితే రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడానికే వైఎస్ జగన్ నవరత్నాలను ప్రకటించారని తెలిపారు.



హాజరైన పార్టీ బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి :

ఈ నవరత్నాల గురించి వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ సభ్యులు, శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రధానంగా వైఎస్సార్ రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా, అర్హులందరికీ రూ.2,000 చొప్పున పింఛన్, పేదల పిల్లల చదువుకోసం అమ్మఒడి, ప్రతి పేదవాడికీ ఇల్లు, ఆరోగ్యశ్రీ పథకానికి మళ్లీ వైఎస్సార్ వైభవం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు భోజనం, వసతి కోసం ప్రతి విద్యార్థికీ ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం, జలయజ్ఞం, మూడుదశల్లో మద్యనిషేధం చేయడమే నవరత్నాలు లక్ష్యమన్నారు. అలాగే అక్టోబరు 26 నుంచి జగన్ ప్రతి ఒక్కరికీ భరోసా ఇవ్వడానికి పాదయాత్ర ప్రారంభిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జీబీ శివకుమార్, జిల్లా కార్యదర్శులు జి.రంగేగౌడ్, వాగేష్, డాక్టర్ దేవరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రజా వ్యతిరేకపాలనపై మండిపడ్డారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ బీఎల్ రామకృష్ణ, గుడిబండ, అమరాపురం, రొళ్ల, అగళి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు రాజన్న, సత్యనారాయణ, డాక్టర్ శివప్రసాద్, స్టుడియో శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కల్లుమర్రి శ్రీరాములు, శివారెడ్డి, నేతలు బేకరి నాగరాజు, రామిరెడ్డి, కరుణాకర్ గౌడ్, హనుమంతరెడ్డి, తిమ్మప్ప, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, మంజు, ఎన్ఎన్‌మూర్తి, జమ్మానిపల్లి మూర్తి, రేకులకుంట శ్రీరాములు, బాలకృష్ణారెడ్డి, బుళ్లసముద్రం రామిరెడ్డి, డీఎల్ యంజారేగౌడ్, గుప్త, ఈరలక్కప్ప, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వీరకేతేగౌడ్ పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

టెన్త్ బోధించే టీచర్ల వివరాలు సేకరించండి

– సిబ్బందికి డీఈఓ ఆదేశం



మాట్లాడుతున్న డీఈఓ లక్ష్మీనారాయణ

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి బోధించే టీచర్ల వివరాలను సేకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా సాధారణ పరీక్ష మండలి (డీసీఈబీ) సమావేశం జరిగింది. డీసీఈబీ కార్యదర్శి నాగభూషణం, అనంతపురం డివిజన్ డిప్యూటీ డీఈఓ ఉమామహేశ్వర్, సభ్యులు కుసుమ పుల్లారెడ్డి, పవన్‌కుమార్, ఏఎస్‌ఓ, ఏపీఓ, అసెస్‌మెంట్ సెల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలపై ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగానే పదోతరగతి బోధిస్తున్న అన్ని సబ్జెక్టుల టీచర్లతో కలెక్టర్ స్వయంగా సమావేశంలో పాల్గొని, సలహాలు సూచనలు ఇస్తారన్నారు. సబ్జెక్టుల వారిగా బోధించే టీచర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. డీసీఈబీలో సభ్యులుగా ఉంటూ ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరి హెచ్ఎంల స్థానాల్లో మొలకలేడు హెచ్ఎం జయచంద్రనాయుడు, నగరంలోని కొత్తూరు బాలుర ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సూర్యకళను నియమించినట్లు డీఈఓ తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీల వేదిక మార్పు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడాంశాల్లో అథ్లెటిక్స్ పోటీలను ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. వాలీబాల్ పోటీలను నీలం సంజీవరెడ్డి క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగితా పోటీలు ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి ఆదివారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పూజలు
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
33.2°/23.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

మన అనంతపురం

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



ఏకదంతాయ.. నమోస్తుతే



సాయినగర్ 7వ క్రాస్‌లో









3వ రోడ్డులోని కొలువుదీరిన బాహుబలి వినాయకుడు, సంగమేశ్వర్ నగర్‌లో గణనాథుడు, అమ్మవారి అలంకరణలో వినాయకుడు, రుద్రంపేట ఆంజనేయస్వామి గుడివద్ద..

ఓ చోట నిలువెత్తు సుబ్రమణ్యేశ్వర స్వరూపం.. నవధాన్యాలతో భారీ కాయం. .మహిషంపై ఊరేగుతున్నట్టున్న యముడి ఆకారం..బాహుబలి రూపం..మరోచోట నెమలిపై నాట్య గణపతి ..ఏడు వందల డజన్ల గాజులలో అందంగా ఇమిడిన విఘ్నేశ్వరుడు..ఇలా వాడవాడలా నగరమంతటా భక్తులకు ఏకదంతుడు బహురూపాలలో దర్శనమిచ్చాడు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా శుక్ర, శనివారాలలో సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లాలోనే అత్యంత ఘనంగా జరుగుతున్న స్థానిక సప్తగిరి సర్కిల్ వినాయక్ చౌక్ వద్ద జరిగిన ఉత్సవాలను మేయర్ స్వరూప ప్రారంభించారు. విభిన్నమైన ఆకృతులలో కొలువుదీరిన గణనాయకున్ని దర్శించుకోవడానికి భక్తులు ఆసక్తి చూపారు. రఘువీరా టవర్స్ వద్ద నిలువెత్తు వినాయకుడితో పాటు వివిధ చోట్ల కొలువైన నవధాన్యాల గణపతి, వాకర్ వినాయకుడు, లక్ష్మీ గణపతి ఇలా వినాయక ప్రతిమలు కనువిందు చేశాయి. దాదాపు అన్ని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు, భక్తిగీతాలు సందడి చేశాయి. అధికార, అనధికార ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నేతలు స్వామి వారిని దర్శించుకున్నారు.

అనంతపురం కల్చరల్:



మారుతీనగర్ 80 అడుగుల రోడ్డులో బాల వినాయకుడు



వినాయక నగర్‌లోని కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడు



నవోదయ కాలనీలో బాహుబలి వినాయకుడు



4వ రోడ్డులోని వినాయకుడిని దర్శించుకుంటున్న భక్తులు



వెంకటరెడ్డి కాలనీలో..



తపోవనం జవహర్ భారతి హైస్కూల్‌లో..

పుత్తడి బొమ్మ పెళ్లికూతురాయె

- పుస్తకాలు మోసే వయస్సులో పుస్తెల భారం
- మూడు‘ముళ్ల’ బంధంతో బాలికల భవిష్యత్ ఛిద్రం
- ఆధునిక సమాజంలోనూ పుత్తడి బొమ్మ పూర్ణమ్మలెందరో..
- బాల్య వివాహాల్లో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ‘అనంత ’
- ప్రభుత్వశాఖల మధ్య కొరవడిన సమన్వయం



ఈనెల 16న నాయక్‌నగర్‌లో బాల్య వివాహం చేయడానికి నిశ్చయమైన తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న టూటౌన్ ఎస్‌ఐ శివగంగాధర్‌రెడ్డి

“నలుగురు కూచొని నవ్వే వేళ
నా పేరొకతరి తలవండి
మీమీ కన్నబిడ్డల్లో నొకతకు
ప్రేమతో నా పేరివ్వండి”

పుత్తడి బొమ్మ పూర్ణమ్మ కథలో చనిపోయే ముందు పూర్ణమ్మ అన్న మాటలివి. నాటి సమాజంలో కన్యాశుల్కం దురాచారాన్ని వ్యతిరేకిస్తూ గురుజాడ అప్పరావు రాసిన గేయకవిత ‘పుత్తడి బొమ్మ పూర్ణమ్మ’ రచన ఎంతో ప్రసిద్ధి చెందింది. పదేళ్ల బాలికను అరవై ఏళ్ల ముదుసలి వ్యక్తికి ఇచ్చి పెళ్లి జరిపించడం ద్వారా కలిగే దుష్పరిణామాలను ఈ కథలో చక్కగా వివరించారు. ప్రభుత్వం కూడా ఈ కథకు జనాదరణ కల్పించేందుకు 20 ఏళ్ల క్రితం తెలుగుపాఠ్యాంశాల్లోనూ చేర్చారు. ప్రస్తుత ఆధునిక సమాజంలోనూ ఇలాంటి పుత్తడి బొమ్మలెందరో ఉండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

అనంతపురం సెంట్రల్: జిల్లాలో ఎక్కడో ఒక చోట బాల్య వివాహాలు జరుగుతున్నాయి. అరకొరగా అధికారుల దృష్టికి వచ్చిన ఉదంతాలను ఎలాగోలా అడ్డుకుంటున్నారు. బయటకు రాకుండా జరిగిపోతున్న నష్టాలు జరుగుతూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం ఒకే రోజు రెండు ఉదంతాలు వెలుగు చూశాయి.

- నగరంలో నాయక్‌నగర్‌కు చెందిన ఓబాలికకు కదిరికి చెందిన ఓ వ్యక్తితో వివాహం నిశ్చయం అయింది. తెల్లవారితో పెళ్లి జరగాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు వివాహాన్ని అడ్డుకున్నారు. బుక్కరాయసముద్రం మండలం విరూపాక్షేశ్వరనగర్‌లో ఓ విద్యార్థినికి బలవంతంగా పెళ్లిచేయాలని తల్లిదండ్రులు భావించారు. తనకు చదువుకోవాలని ప్రాధేయపడినా మంచి సంబంధం.. ఇలాంటి సంబంధం మళ్లీ రాదు.. ఈసంబంధమే చేసుకోవాలని తల్లిదండ్రులు ఒత్తిడి తెచ్చారు. మనస్తాపం చెందిన విద్యార్థి విషపుద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఒకేరోజు ఈ రెండు ఘటనలూ వెలుగుచూశాయి. ఇలాంటివి జిల్లాలో ఎక్కడో ఒక చోట తరచూ జరుగుతూనే ఉన్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతోనే, పిల్లలకు ఇష్టంలేకనే బయటకు వస్తున్నాయి. కొన్ని లోలోపల మాత్రం జరిగిపోతున్నాయి. రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా బాల్య వివాహాలు జరగడంలో రెండో స్థానంలో ఉంది. దీన్ని బట్టి చూస్తే జిల్లాలో ఏ స్థాయిలో బాల్య వివాహాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. వివాహాలు జరుగుతున్నాయి? ఎన్ని అడ్డుకుంటున్నారనే విషయం ప్రభుత్వ శాఖల వద్ద లేకపోవడం మరో విచారకరం. ఈ అంశంపై పోలీసు, ఐసీడీఎస్ అధికారులను సంప్రదించగా తమ వద్ద లేదని సమాధానం చెప్తున్నారు. నోడల్ ఏజెన్సీగా ఉన్న 1098 సంస్థను సంప్రదించాలని సూచించారు. చివరకు 1098 సిబ్బందిని సంప్రదించినా ఫలితం లేదు. దీన్ని బట్టి చూస్తే సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.

బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం. సమాచారం తెలిసిన వారు వెంటనే చైల్డ్‌లైన్ 1098, డయల్–100కు సమాచారం అందించాలి. ఎవరైతే బాల్య వివాహాలు చేస్తారో వారితో పాటు సహకరించిన వారు కూడా శిక్షార్హులు. షామియానా వేసేవారు. భోజనాలు వడ్డించేవారు. పెళ్ళికి వచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చు. కావున బాల్య వివాహాలు చేయడం మానాలి. దీని వలన పిల్లలకు ఆరోగ్యపరంగా రకరకాల సమస్యలు వస్తాయి. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తెరగాలి. బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలని ఇటీవల జిల్లా స్థాయిలో కలెక్టర్ సమక్షంలో ప్రభుత్వ అనుబంధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చైతన్యం కలిగించాలని ఆదేశాలు జారీ చేశాం. – **జీవీజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ**

క్రీడా ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్‌కు డీఎస్‌డీఓ



డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఏపీ పీజీ ఈసెట్ కౌన్సెలింగ్‌లో క్రీడా ధృవీకరణ పత్రాల వెరిఫికేషన్ అధికారిగా డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్‌ను నియమించారు. ఈ మేరకు తనకు నియామక ఉత్తర్వులు అందినట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జేఎన్‌టీయూ అనంతపురంలో జరగనున్న కౌన్సెలింగ్‌లో క్రీడా ధృవీకరణ పత్రాలను ఆయన పరిశీలించనున్నారు. శాప్ ఆదేశాల మేరకు ఆయనతోపాటు మిగితా ఐదుగురిని నియమించినట్లు ఆయన తెలిపారు.

సామాజిక స్పృహతోనే రాణింపు

- ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ రాజగోపాల్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసీ రాజగోపాల్

ఎస్కేయూ: సామాజిక స్పృహతోనే వృత్తిలో రాణిస్తారని ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజగోపాల్ అన్నారు. శనివారం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఎస్కేయూలోని పూలే భవనంలో ‘ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాసూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్’ అనే అంశం మీద రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫార్మసీ రంగంలో సంభవించే మార్పులకు దీటుగా నైపుణ్యాలు అలవర్చుకోవాలన్నారు. ఫార్మసీ విద్యార్థులు గ్రామాలను సందర్శించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఫార్మసీ కోర్సును కెరీర్‌గా ఎంచుకున్న విద్యార్థులకు నిరుద్యోగ సమస్య ఉండదన్నారు. ఫార్మసీ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉండటమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్‌బాబు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రఘు, సైన్స్ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఓ, ఏపీఓ నియామకం



శ్రీనివాసులు



మంజునాథ్

అనంతపురం ఎడ్యుకేషన్:

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని ఏఎస్‌ఓ, ఏపీఓ పోస్టులను భర్తీ చేశారు. ఇప్పటిదాకా ఏఎస్‌ఓగా పని చేస్తున్న జయచంద్రనాయుడు ఇటీవలే ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు. అలాగే ఏపీఓగా పని చేస్తున్న గోపాలకృష్ణ గ్రేడ్–1 పండిట్‌గా పదోన్నతిపై పాఠశాలకు వెళ్లారు. దీంతో ఈ రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. గుంతకల్లు మండలం నాగసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాసులుని ఏఎస్‌ఓగా, రామగిరి మండలం పిచ్చిరెడ్డి కొట్టాల ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా చేస్తున్న మంజునాథ్‌ను ఏపీఓగా నియమించారు. ఈ మేరకు శనివారం వారు బాధ్యతలు చేపట్టారు. డీఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యాశాఖలో ఏఎస్‌ఓ, ఏపీఓ పోస్టులు అత్యంత కీలకమన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో అవసరమైన సమాచారం సేకరించి క్రోడీకరించాలని ఆదేశించారు.

సజావుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష పేపర్–4 శనివారం సజావుగా జరిగింది. పరీక్ష జరుగుతున్న ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ, జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ జి.వీరపాండియన్ సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 688 మంది అభ్యర్థులకుగానూ 410 మంది హాజరైనట్లు కలెక్టర్‌కి డీఆర్‌ఓ చెప్పారు. పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను చేశామని, కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ మలోలా, ఏపీపీఎస్‌సీ సహాయ కార్యదర్శులు ఆర్.వి.రమణ, మహబూబ్‌బాషా, సుధాకర్‌బాబు, తదితరులు ఉన్నారు.



పరీక్ష జరుగుతున్న తీరుని పరిశీలిస్తున్న కలెక్టర్ జి.వీరపాండియన్, పక్కన డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవి, ఆర్‌డీఓ మలోల

ఎయిర్‌గన్ షూటింగ్ పోటీలకు పలువురి ఎంపిక

అనంతపురం సప్తగిరి సర్కిల్: జాతీయస్థాయి ఎయిర్‌గన్ షూటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారని ఎయిర్‌గన్ షూటింగ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహానాయక్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు జెడ్పీ చైర్మన్ సతీమణి రమీజాబేగం, నెహ్రూ యువ కేంద్రం జిల్లా సమన్వయ అధికారి శివకుమార్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26, 27 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెల్గాంలో జరగనున్న జాతీయస్థాయి ఎయిర్‌గన్ షూటింగ్ పోటీల్లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి పతకాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో కరాటే డూ రెన్‌మయ్ గుజోరియో మాస్టర్ శ్రీనివాసరావు, కోచ్ ఇస్మాయిల్, మేనేజర్ సుష్మిత పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే : సమీరా, గౌతమి, నేహా, సంధ్య, ధరణి.

బాలుర విభాగంలో.. : దిలీప్‌కుమార్, సురేంద్రబాబు, విజయ్‌సాగర్‌గౌడ్.



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఐటీఐల్లో మిగులు సీట్లకు దరఖాస్తు

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో వివిధ ట్రేడుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఈనెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఏ ఐటీఐలో ప్రవేశం పొందాలనుకున్నారో అక్కడే దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ఎలాంటి కాల్ లెటర్లు పంపబడవని, మరిన్ని వివరాలకు ఐటీఐల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలన్నారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సప్తగిరి సర్కిల్: కేంద్ర ప్రభుత్వం అందించే ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్ బేస్డ్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ కార్పొరేషన్ ఈడీ బాబా తాజుద్దీన్ తెలిపారు. జిల్లాలో 1 తరగతి నుంచి 10 వ తరగతి, ఇంటర్ నుంచి పీహెచ్‌డీ,టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు(రెన్యూవల్, ఫ్రెష్) ఈ నెల 31లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా అందించాలని కోరారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను http:// scholarships. gov. in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన దరఖాస్తులు, సంబంధిత కాపీలను పాఠశాల హెచ్‌ఎం, ప్రిన్సిపాళ్లకు అందజేయాలన్నారు. దరఖాస్తులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు వాటిని పరిశీలించి ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయాలన్నారు. వివరాలకు 08554–246615 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు

అనంతపురం మెడికల్: అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 2017–18 సంవత్సరానికి గాను పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తులు http:// dme. ap. nic. in, www. appmb. org. in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5వ తేదీలోపు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మొదటి కౌన్సెలింగ్ సెప్టెంబర్ 15న, రెండో కౌన్సెలింగ్ సెప్టెంబర్ 22న మెడికల్ కళాశాలలో ఉంటుందన్నారు. కోర్సుల వారీగా డీఎంఎల్‌టీ–10, డీఓఏ–10, డీఏఎన్ఎస్–30, డీఎంఐటీ–10,డీఈసీజీ–3,డీఆర్‌జీఏ–6,డీడీఆర్ఏ–3 ఖాళీలున్నట్లు తెలిపారు. ఇంటర్ అర్హత ఉన్న వారంతా దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు.

ఊరు వలసెళ్లిపోతోంది..



చుక్కనీరు లేక బీటలు వారిన బీటీప్రాజెక్ట్

కార్తెలు కరిగినా..

- చెరువుల్లోకి చేరని నీరు
- మత్స్యకారుల వలసబాట
- పట్టించుకోని ప్రభుత్వం

గుమ్మఘట్ట: కరువు ప్రాంతంలో కల్పతరువైన వేదావతి పరివాహక ప్రాంతం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు దాటి కార్తెలన్నీ కరిగిపోతున్నా చెరువుల్లో మోకాలిలోతు నీరు చేరని దుస్థితి నెలకొంది. కర్ణాటక సరిహద్దున ఉన్న బీటీ ప్రాజెక్టులోకి సైతం చుక్కనీరు చేరక బీటలు వారింది. నీటి జాడ కనుమరుగై ఎడారిని తలపిస్తున్నాయి. నీటి నమ్ముకున్న మత్స్యకారుల బతుకుబజారుపాలైంది. ఈ దుస్థితి బీటీ ప్రాజెక్టుకే కాదు.. జిల్లాలో ఉన్న పేరూరు, చిత్రావతి, యోగివేమన, పెండేకల్లు, పీఏబీఆర్, మిడ్‌పెన్నర్ రిజర్వాయర్లకూ పాకింది. అలాగే 325 చెరువుల్లోనూ 50 చెరువులకు సైతం అరకొర నీరు చేరలేదు. వీటిపై ప్రత్యక్షంగా ఆధారపడిన వేలాది మత్స్యకారుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వలసబాట పడుతున్నారు. కర్ణాటక రాష్ట్రం దాటుకుంటూ బీటీపీ రిజర్వాయర్ వద్ద తన సంతతి పెంచుకోవడానికి వచ్చిన పక్షులకు నీరు, గూడు, నీడ కరువైంది. ఆహారం దొరక్క పక్షులు అలమటిస్తున్నాయి. ఎండల తీవ్రతకు కొన్ని మృత్యువాత పడగా, మరిన్ని మారెకణం రిజర్వాయర్ వద్దకు తిరుగుముఖం పట్టాయి. ఇక్కడ కనిపిస్తున్న పక్షులు ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయని పలువురు మత్స్యకారులు చెపుతున్నారు.

వలసలు మొదలయ్యాయ్.. : జిల్లా వ్యాప్తంగా లైసెన్సులు కలిగిన మత్స్యకారులు 10 వేల మందికి పైగా ఉండగా, ఇందులో సుమారు నాలుగు వేల మంది వలస వెళ్లి పోయారు. పీఏబీఆర్, మిడ్ పెన్నార్, చిత్రవతి రిజర్వాయర్లకు తుంగభద్ర జలాలు, జీడిపల్లికి హంద్రీనీవా నీరు అందుతుండటంతో ఆ ప్రాంతాల్లో కొంత పరువాలేదనిపించినా మిగిలిన నాలుగ రిజర్వాయర్లతో పాటు సుమారు 280 చెరువుల పరిధిలో మత్స్య సంపద క్షీణించింది. నీరున్నచోటకెళ్లి అరకొరగా పట్టుకోవడం కన్నా కూలీ పనులు చేసుకోవడమే ఉత్తమమని భావించి హైదరాబాద్‌తో పాటు కర్ణాటకలోని బెంగళూరు, మంగళూరు వంటి ప్రాంతాలకెళ్లిపోతున్నారు. దీనికి కారణం వర్షాభావంతో పాటు మత్స్య సంపదపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడమే అని మత్స్య కారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 40 ఏళ్లలో ఇంతటి దుర్భర జీవితాలు అనుభవించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐదు కిలోల వరకు దిగుబడి సాధించాం



జిల్లాలో మరెక్కడా లేనంతగా బీటీపీ రిజర్వాయర్‌లో ఐదు కిలోలకు పైగా చేపను ఉత్పత్తిచేసి విక్రయాలు చేపట్టాం. జిల్లా కేంద్రం నుంచి ఇక్కడి చేపల కొనుగోలుకు వ్యాపారులు క్యూ కట్టేవారు. ఇలాంటి తరుణంలో ప్రకృతి పగబడితే, ఎలాంటి రాయితీలు అందించక ప్రభుత్వం మరోలా దగా చేస్తోంది. మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలి.

– వీరభద్ర, మత్స్యకారుడు, కోనాపురం

వెయ్యి కుటుంబాలు వీధిన పడ్డాయి



బీటీపీ రిజర్వాయర్‌ను నమ్ముకుని సుమారు వెయ్యి కుటుంబాల మత్స్యకారులు జీవనోపాధి పొందేవి. ప్రస్తుతం అడుగంటడంతో వలసలే శరణమయ్యాయి. రెండు రోజుల నుంచి 70 కుటుంబాల వారు వలసలు వెళ్లారు. కర్నూలు జిల్లా కృష్ణగిరి రిజర్వాయర్ వద్ద చేపలు పట్టి దినకూలీగా బతకాల్సి వచ్చింది. ప్రభుత్వం తమ జీవనోపాధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తగిన ఆర్థిక సహాయంతో తమ కుటుంబాలను ఆదుకోవాలి.

– రామంజనేయులు, మత్స్యకారుడు, తాళ్లకెర

రాజీ మార్గమే రాజమార్గం



పరిగి సదస్సులో మాట్లాడుతున్న ప్రత్యేత న్యాయమూర్తి జస్టిస్ ఆనందతీర్థ

పరిగి: కక్షిదారులు తమ కేసుల పరిష్కారానికి సమయం వృథా చేసుకోకుండా రాజీ మార్గంలో వెళితే ఇరువర్గాలకు గెలుపు సాధించినట్లవుతుందని హిందూపురం కోర్టు జిల్లా అదనపు న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ జస్టిస్ రామచంద్రమూర్తి తెలిపారు. పరిగి మండలంలోని హిందూపురం కోర్టు ఆధ్వర్యంలో శనివారం పరిగి, కొడిగెనహళ్లిలో న్యాయవి/జ్ఞాన సదస్సులు ఏర్పాటు చేశారు. తొలుత పరిగి పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సదస్సులో ఏడీజేతో పాటు స్పెషల్ మేజిస్ట్రేట్ ఆనంద తీర్థ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శారదారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయవి/జ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు సెప్టెంబర్ 9న హిందూపురం కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజరెడ్డి, సీనియర్ న్యాయవాది రామచంద్రరెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజశేకర్, న్యాయవాదులు సిద్ధూ, కళావతి, మండల తహసీల్దారు సుబ్బారెడ్డి, గ్రామ వీఆర్‌ఓ గురుప్రసాద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీరామరెడ్డి, సర్పంచ్ కిష్టప్ప, ఆర్‌ఐ ఆరతి పాల్గొన్నారు.

పకడ్బందీగా విత్తనాలను అందించండి

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే ప్ర త్యామ్నాయ విత్తనాలను పకడ్బం దీగా మంజూరు చేయాలని కలెక్టర్ వీర పాండ్యన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కార్యాలయంలో ప్రత్యామ్నాయ విత్తనాల స్టాక్ ఎంత వచ్చిందని.. ఇప్పటి వరకు ఎంత మందికి ఎంత విత్తనాలను పంపిణీ చేశారని ఏఓ చిన్నమ్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో జేడీఏ శ్రీరామమూర్తి, తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీఈఓల పాల్గొన్నారు.

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు



తూర్పుగోదావరి, చిత్రదుర్గ జట్ల మధ్య పోటీ

లేపాక్షి: నవోదయ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు తెలిపారు. లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ఉదయం హైదరాబాద్ రీజనల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలు ఈనెల 28వ తేదీ వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రంగనాయకులు మాట్లాడుతూ క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. తహసీల్దార్ ఆనందకుమార్, ఎంఈఓ నాగరాజు, ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో దక్షిణ భారత దేశంలోని పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల నుంచి క్యాలికట్, చిత్రదుర్గ, తూర్పుగోదావరి, ఎర్నాకులం, హాసన్, కొప్పల్, మెదక్, కరైకల్ క్లస్టర్ల నుంచి 350 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలగించి పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, కేవిఆర్ రియాలటి మేనేజర్ కొండారెడ్డి, చిత్తూరు జిల్లా నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కాకయ్య తదితరులు పాల్గొన్నారు.

‘చిన్నారుల్లో ఆధ్యాత్మిక చింతన అవసరం’

అనంతపురం కల్చరల్: చిన్నారుల్లో ఆధ్యాత్మిక చింతన అవసరమని టీటీడీ ధార్మిక మండలి జిల్లా అధ్యక్షులు శ్రీపాద వేణు అన్నారు. శనివారం రాత్రి స్థానిక టీటీటీ కార్యాలయంలో ధార్మిక ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన చిన్నారులకు నగదు బహుమతులతో పాటు, సర్టిఫికెట్లనందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో శ్రీపాద వేణుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరి, ధర్మప్రచార పరిషత్ కార్యక్రమ సహాయకులు బాబు తదితరులు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ధార్మిక పరీక్షల్లో జిల్లాకు చెందిన వర్షితా జాబిల్లి రాష్ట్ర స్థాయి బహుమతి పొంది ముఖ్యమంత్రి ప్రశంలందుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం ధర్మపరిచయ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలను పొందిన నవీన్‌కుమార్ (యల్లనూరు), శివప్రసాద్ (అనంతపురం), పెద్దన్న (యల్లనూరు), ధర్మ ప్రవేశికలో మూడు స్థానాలను పొందిన గాయత్రి (అనంతపురం)హరికుమార్, అశ్విని (బత్తలపల్లి) తదితరులు బహుమతులందుకున్నారు.

స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు జాబ్‌మేళా

అనంతపురం ఎడ్యుకేషన్: బెంగళూరులోని ఫోర్టిస్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ ఉద్యోగాల భర్తీకి ఈనెల 29న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన అధికారి ఎ. కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్హత జీఎన్‌ఎం, బీఎస్సీ నర్సింగ్ ఉండాలని, 22–28 ఏళ్లలోపు వారై ఉండి, 1–5 ఏళ్ల అనుభవం ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. నెలకు జీతం రూ. 10 వేలు ఉంటుందన్నారు. మొత్తం 50 ఖాళీలున్నాయని తెలిపారు.

ప్రభుత్వ తీరుపై భగ్గుమన్న రైతులు



ఒంటిపై కిరోసిన్ పోసుకుంటున్న రైతులు

పుట్టపర్తి అర్బన్: ప్రభుత్వ ఆదేశాలతో దౌర్జన్యంగా హంద్రీ–నీవా పనులు చేయబోవడంతో అడ్డుకున్న రైతులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీస్ బలగాలను అడ్డుపెట్టుకుని హంద్రీ–నీవా కాలువ పనులు చేయడాన్ని నిరసిస్తూ పలువురు రైతులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధపడ్డారు. వివరాల్లోకి వెళితే.. పుట్టపర్తి పట్టణ సమీపంలో పెద్దకమ్మవారిపల్లి గ్రామం వద్ద హంద్రీనీవా 9వ ప్యాకేజీ వద్ద ఇంతవరకూ భూసేకరణ జరగలేదు. సదరు 9వ ప్యాకేజీలో సుమారు 20 మంది రైతులకు చెందిన 14.80 ఎకరాల భూమి ఉంది. అయితే సదరు భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ నెంబర్ 340లో ప్లాట్లకు కేటాయించారనే నెపంతో ఎకరం రూ.1.62 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. దాని పక్కనే ముమ్మనేని వెంకటరాముడు, నారాయణస్వామి, కిష్టప్ప, రామమోహన్, వెంకటనారాయణ, తదితర రైతుల భూమి ఉంది. పక్కనున్న భూమికి రూ.1.62 కోట్లు చెల్లించినప్పుడు తమకూ అదే ధరను చెల్లించాలని పట్టుపట్టారు. అయితే ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. సమస్య ప్రస్తుతం చీఫ్ జస్టిస్ రంగనాథ్‌మిశ్రా ముంగిట విచారణ కొనసాగుతోంది. అయితే సమస్య కోర్టు పరిధిలో ఉన్నా అధికారులు శనివారం పోలీసుల సాయంతో ఆ భూమిలో పనులు ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. విషయం తెలుసుకున్న రైతులు పనులను అడ్డుకున్నారు. దీంతో కదిరి ఆర్డీఓ వెంకటేశులు, హంద్రీనీవా ఎస్‌డీసీ శ్రీనివాస్ కోర్టు పరిధిలోని అంశాలను ప్రస్తావించకుండా జేసీ అవార్డు మేరకు పనులు చేపడుతున్నామంటూ నచ్చజెప్పేయత్నం చేశారు. రైతుల్ని బలవంతంగా అరెస్ట్ చేయించారు. దీంతో అక్కడే ఉన్న బాధిత బంధువులు, గ్రామస్తులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. అయితే పోలీసులు వారి చర్యల్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని కోరారు. అయినా కోర్టు ఆదేశాలు బేఖాతరు చేయడం ఏంటన్నారు. అయినా అధికారులు వారిని కూడా బుక్కపట్నం పోలీస్‌స్టేషన్ తరలించి పనులు చేపట్టారు. కార్యక్రమంలో సీఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, రవికుమార్, ఎస్‌ఐలు, రాజశేఖరరెడ్డి, వెంకటేశ్వర్లు, హంద్రీనీవా డీటీ ఇంతియాజ్, తహశీల్దార్ సత్యనారాయణ, డీటీ ప్రకాష్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

బహురూ

గ



అమరాపురంలోని వినాయక నగర్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు



బుక్కపట్నంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ...



1800 పైనాపిల్ కాయలతో రూపుదిద్దుకున్న అనంతపురం కోవూర్‌నగర్‌లోని వినాయకుడు





ధర్మవరంలోని యాదవవీధిలో ఆకట్టుకుంటున్న గొర్రెల కాపరి గజాననుడు



కనగానపల్లి మండలం మామిళ్లపల్లి మార్కెట్‌లో కొలువుదీర్చిన 15 అడుగుల విఘ్నాధిపతి




రాయదుర్గంలోని నేతాజీరోడ్డు తారాజిన్నా ఎదురుగా రథం లాగుతున్న గణనాథుడు

గ్రామగ్రామాన ఆధ్యాత్మిక శోభ... పార్వతీనందనుడి రాకతో పులకించిన భక్తజనం... ఆది పూజల దేవుడు... అబాల గోపాలానికి ఆరాధ్యుడై.. భక్త జనకోటిచే కీర్తింపబడుతూ గణనాథుడు వాడవాడలా కొలువుదీరి విశేష పూజలు అందుకుంటున్నాడు. వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో గజకర్ణుడు కొలువుదీరాడు. వక్రతుండడు బహురూపాల్లో దర్శనమిస్తున్నాడు. ఎటు చూసినా.. కోలాహలమే.. గౌరీనందనుడి నామస్మరణతో వాడవాడలూ హోరెత్తిపోతున్నాయి. విఘ్నాలు తొలగించి.. కష్టాల నుంచి తమను గట్టెక్కించాలంటూ అవిఘ్నాధిపతిని కోరుకుంటూ విశేష పూజల్లో జిల్లా వాసులు పాల్గొంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్, అనంతపురం


కొ




అనం




గుంతకల్లులోని చైతన్య థియేటర్ వద్ద ఫేస్‌బుక్ వినాయకుడు



అనంతపురం మారుతీ నగర్ 3వ క్రాస్‌లో



అనంతపురం1వ రోడ్డులో..



కమలానగర్‌లో జీఎస్టీ వినాయకుడు



ఉరవకొండలోని పా
ఆలయం వద్ద
కొలువుదీరి

పాయ..

ాధిపాయ



అనంతపురంలోని
వేణుగోపాల్‌నగర్‌లో
ుపుదీరిన వినాయకుడు



అనంతపురం కురుబ వీధిలో ఏర్పాటు చేసిన భక్త తుకారం వినాయకుడు



అనంతపురంలోని పాతూరు ఆసార్ వీధిలో 700 డజన్ల గాజులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాథుడు



అనంతపురం సున్నపుగేరులోని డీజే (దువ్వాడ జగన్నాథం)



అనంతపురం 3వ రోడ్డులో కొలువు దీరిన వినాయకుడు



తపురం సప్తగిరి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో కదిలే బొమ్మల ప్రదర్శన



ర్కు ఆంజనేయస్వామి
ఙ్జి వేషధారణలో
వినాయకుడు



కళ్యాణదుర్గంలోని మారెంపల్లి కాలనీలో శంఖు ఆకారంలో...



హిందూపురంలోని త్యాగరాజనగర్‌లో..



అనంతపురంఉమానగర్‌లో ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు



రామ్‌నగర్‌లో ఫ్లవర్ వినాయకుడు

పాడి-పంట

వర్షాకాలంలో పశుపోషణ


మేత మేస్తున్న పాడి పశువులు

ధర్మవరం అర్బన్ :

వర్షాకాలం వచ్చిందంటే పశువులు రకరకాల వ్యాధులకు గురవుతాయి. ముఖ్యంగా గొంతువాపు, జబ్బవాపు, చిటిక వ్యాధులు సంక్రమిస్తాయి. ఇవి ప్రాణాంతకం కూడా. దీంతో పశువులను కాపాడుకోవడానికి పశు వైద్యుల వద్దకు రైతులు పరుగులు తీస్తుంటారు. పశువులకు ఏఏ వ్యాధులు సోకుతాయో ఇలా వివరిస్తున్నారు.

గొంతువాపు వ్యాధి...

ఇది నల్లజాతి రకాలైన గేదెలు, దున్నల్లో వస్తుంది. దీని కారణంగా గొంతు వాచిపోయి ఉంటుంది. ఓ రకమైన సూక్ష్మజీవి వల్ల పశువుల్లో ఈ వ్యాధి వస్తుంది. పల్లపు ప్రాంతాలు, వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీరసంగా ఉండే పశువుల్లో ఎక్కువగా ఈ వ్యాధి సోకుతుంది. దీనినే గురక వ్యాధి అని కూడా అంటారు. ఇది జూన్ నుంచి సెప్టెంబరు మాసాల్లో కనిపిస్తుంది. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో ఎక్కువగా గొంతు వాపు కూడా వస్తుంది. ఈ వ్యాధి వల్లే ఎక్కువ పశువులు మరణిస్తాయి.

లక్షణాలు...

వ్యాధి సోకిన పశువుకు శ్వాస పీల్చినప్పుడు ఆయాసం వస్తుంది. గురక వినిపిస్తుంది. గొంతు పైభాగం, మెడ కింది భాగాన వాపు వస్తుంది. కళ్లు ఎర్రబడి నీరు కారుతుంది. తీవ్ర జ్వరం వచ్చి పశువు మరణిస్తుంది.

నివారణ చర్యలు...

జూన్, జులై, ఆగస్టులో రైతులు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. పౌష్టికాహారాన్ని అందించాలి. వ్యాధి సోకిన పశువులను మిగిలిన వాటి నుంచి వేరుచేయాలి. వాటి స్థావరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

జబ్బవాపు వ్యాధి...

ఇది తెల్లజాతి రకాలైన ఆవులు, ఎద్దులకు సోకుతుంది. ఆరోగ్యంగా బలంగా ఉండే పశువుల్లో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. తొలకరి చినుకులు పడ్డాక ఉష్ణ ప్రాంతాలు, తేమగా ఉండే ప్రాంతాల్లో ఉన్న పశువులకు ఈ వ్యాధి సోకుతుంది. బ్యాక్టీరియా వల్ల ఈ జబ్బు వస్తుంది. కలుషితమైన ఆహారం తినడం వల్ల కలుషిత నీరు తాగడం వల్ల కూడా సంక్రమిస్తుంది.

లక్షణాలు..

ఆరోగ్యంగా, బలంగా ఉన్న ఆరుమాసాల నుంచి రెండేళ్ల వయసున్న పశువుల్లో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. వ్యాధి లక్షణాలను గుర్తించేలోగానే పశువు మరణిస్తుంది. జబ్బ, తొడ కండరాలపై వాపు వస్తుంది. వాపు ఉన్న చోట తాకితే శబ్దం వస్తుంది. వ్యాధి సోకినప్పటి నుంచి పశువులు నీరసించి ఆహారం తీసుకోలేవు. తీవ్రమైన జ్వరంతో చనిపోతాయి. వ్యాధి సోకిన 12 నుంచి 36 గంటల్లో పశువులు మరణిస్తాయి.

నివారణ చర్యలు...

వర్షాలకు ముందే వ్యాధి నిరోధక టీకాలు వేయాలి. వ్యాధి సోకిన పశువుల మలమూత్రాలు, అవి విడిచిపెట్టిన గడ్డిని కాల్చివేయాలి. మరణించిన పశువును సున్నపు గోతిలో పూడ్చాలి.

చిటిక వ్యాధి...

ఇది గొర్రెల్లో వస్తుంది. ఎంటరోటాక్సీమియా అనే బ్యాక్టీరియా వల్ల తొలకరి వర్షాలు కురిసే సమయంలో ఈ వ్యాధి గొర్రెలకు సోకుతుంది. ఏడాది వయసు గల గొర్రెల్లో ఇది ఎక్కువగా వస్తుంది. వ్యాధి సోకిన గొర్రె తక్కువ సమయానికే మరణిస్తుంది.

లక్షణాలు..

వ్యాధి సోకిన గొర్రెలు నీరసిస్తాయి. కొద్ది సేపటికే గొర్రెలు గిలగిలా కొట్టుకుని, గాలిలోకి ఎగిరి కిందపడి మరణిస్తాయి. ఈ వ్యాధి లక్షణాలు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో గొర్రెల్లో కనిపిస్తాయి.

నివారణ చర్యలు...

వర్షాలకు ముందే గొర్రెలకు ఈ వ్యాధి రాకుండా టీకాలు వేయించాలి. వ్యాధి సోకిన గొర్రెలను గొర్రెల మంద నుంచి వేరు చేయాలి.

గాలికుంటు వ్యాధి...

వర్షాకాలంలో గాలికుంటువ్యాధి పశువుల్లో సోకుతుంది. ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఒకసారి ఈ వ్యాధి సోకితే జీవితకాలం ఆ పశువులో పాల ఉత్పత్తి సగానికిపైగా తగ్గిపోతుంది. ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా పాడి పశువులకు టీకాలు వేయాలి. ఈ వ్యాధి ఎక్కువగా పందులు, గేదెలు, దున్నల్లో కనిపిస్తుంది. ఇది పశువులకు ఆగస్టు, సప్టెంబరు నెలల్లో వస్తుంది. సూక్ష్మజీవి కారణంగా పశువుకు సోకుతుంది. వ్యాధి సోకిన ఆవు, గేదెల పాల నుంచి వాటి దూడలకు వ్యాపిస్తుంది.

లక్షణాలు...

నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడతాయి. ఒకటి నుంచి 4 వారాల్లో ఆ బొబ్బలు చితికి గాయాలవుతాయి. పశువుల నోటిలో చిగుళ్లపై పొక్కులు వస్తాయి. దీంతో పశువు నీరసించిపోయి నోటి నుంచి చొంగ కారుతుంది. పాల ఉత్పత్తి బాగా తగ్గిపోతుంది.

రైతులు అప్రమత్తంగా ఉండాలి...

పాడి రైతులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి. పశువులకు వివిధ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి. వ్యాధి సోకిన వెంటనే అందుబాటులో ఉన్న పశువైద్యులను సంప్రదించాలి. పశువులను గాలి, వెలుతురు వచ్చేలా పాకల్లో కట్టాలి. ఈగలు, దోమలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. ఎక్కువగా వానలో తడిసిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. గాలికుంటు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు 14 వరకు టీకాలు వేయించాలి. నట్టల నివారణకు ఏటా రెండుసార్లు టీకాలు వేస్తున్నారు. ఈ ఏడాది నాలుగు విడతలుగా టీకాలు వేయనున్నారు.

ఏఓ కిరణ్‌కుమార్‌రెడ్డి సస్పెండ్

అనంతపురం అగ్రికల్చర్: కళ్యాణదుర్గం భూసంరక్షణా విభాగంలో పనిచేస్తున్న వ్యవసాయాధికారి (ఏఓ) కె.కిరణ్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. బ్రహ్మసముద్రం మండలానికి ఇన్‌చార్జ్ ఏఓగా పనిచేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యామ్నాయ విత్తన పంపిణీతో ఇతర వ్యవసాయ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నందున ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కొన్ని మండలాల్లోనే ప్రత్యామ్నాయం

అనంతపురం అగ్రికల్చర్: ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ శనివారం కొన్ని మండలాలకే పరిమితమైంది. అక్కడ కూడా సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో అరకొరగా ఇచ్చేసి మిగతా వారిని సోమవారం రండి అంటూ వెనక్కి పంపేశారు. ఉచితంగా అన్ని రకాల విత్తనాలు ఇస్తామంటూ గొప్పలు చెప్పిన వ్యవసాయశాఖ అధికారులు కొన్ని మండలాల్లో ముచ్చటగా మూడు రోజులు పంపిణీ చేసి చేతులు దులుపుకోగా మిగతా మండలాల్లో సర్వర్ల సమస్య కారణంగా ఇబ్బంది పడుతున్నారు. 1.12 లక్షల క్వింటాళ్లు విత్తనాలు కేటాయించగా జిల్లాకు 25 వేల క్వింటాళ్లు సరఫరా చేసినట్లు చెబుతున్నారు. అందులో ఇప్పటివరకు కేవలం 3 వేల క్వింటాళ్ల లోపు పంపిణీ జరిగినట్లు చెబుతున్నారు. బుక్కరాయసముద్రం, పరిగి, తనకల్లు, చెన్నేకొత్తపల్లి, గార్లదిన్నె, హిందూపురం, కంబదూరు, కనేకల్లు, కుందుర్పి, లేపాక్షి తదితర 22 మండలాల్లో శనివారం అరకొరగా పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం నుంచి విత్తన పంపిణీ కొనసాగిస్తామని జేడీఏ కార్యాలయ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇటీవల వర్షాలు కురుస్తుండటంతో పంటల సాగు చేయడానికి అక్కడక్కడ రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.

సమన్వయంతో పని చేయాలి

- అసెస్‌మెంట్ సెల్ సభ్యులకు డీఈఓ ఆదేశం

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లా సాధారణ పరీక్ష మండలి (డీసీఈబీ) మరింత పటిష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వం జిల్లాస్థాయి అసెస్‌మెంట్ విభాగం సభ్యులుగా సబ్జెక్టు నిపుణులను నియమించింది. ఇందులో భాగంతా జిల్లాలో కదిరి మండలం మోదుకులపల్లి ఎంపీయూపీఎస్‌లో ఇంగ్లీష్ టీచరుగా పని చేస్తున్న రవీంద్రనాథ్, శెట్టూరు మండలం కనకూరు జెడ్పీలో ఇంగ్లీష్ టీచరుగా పని చేస్తున్న కె.నాగేంద్ర, శింగనమల మండలం లోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచరు అమర్‌నాథ్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు వీరు శనివారం డీఈఓ పగడాల లక్ష్మీ నారాయణను కలిసి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ సాధారణ పరీక్షల నిర్వహణలో అసెస్‌మెంట్ విభాగం సభ్యులు చురుగ్గా పని చేయాలన్నారు. విషయ నిపుణులతో చర్చించి ప్రశ్నపత్రాలు తయారు చేయాలన్నారు. విద్యార్థులకు నిర్వహించే వివిధ పరీక్షల మార్కులు ఆన్‌లైన్ చేసేందుకు ఆయా స్కూళ్ల హెచ్‌ఎంలతో మాట్లాడాలన్నారు. జిల్లా నుంచి వివిధ పాయింట్లకు ప్రశ్నపత్రాల తరలింపు బాధ్యత అసెస్‌మెంట్ విభాగంపై ఉంటుందన్నారు. రాష్ట్ర అసెస్‌మెంట్ సెల్ అడిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి నాగభూషణం, డిప్యూటీ డీఈఓ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.


డీఈఓకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అసెస్‌మెంట్ సెల్ సభ్యులు

'పంచాయతీలకు గ్రేడ్లు'

అనంతపురం సిటీ: జిల్లా వ్యాప్యంగా జనాభా ప్రాతిపదికన పంచాయతీలను గుర్తించే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకరరెడ్డి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు చేశారు.

గ్రేడ్ల వారీగా పంచాయతీలు: జిల్లాలోని 1003 గ్రామ పంచాయతీలను మూడు విభాగాలుగా విభజించి గ్రేడ్‌లుగా గుర్తించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు చేశారు. ఈ మేరకు 5 వేల జనాభాపైబడి ఉండి రూ.50 లక్షలు ఆదాయం వచ్చే పంచాయతీలను ఏ గ్రేడ్‌గా ఎంపిక చేయాలి. 3 వేల నుంచి 5 వేల దాకా జనాభా ఉండి రూ.30 నుంచి రూ.50 లక్షలు ఆదాయం వచ్చే పంచాయతీలను బీ గ్రేడ్‌గా గుర్తించాలన్నారు. 3 వేలకు లోబడి జనాభా కలిగుండి, రూ. 30 లక్షలకు లోపు ఆదాయం వచ్చే పంచాయతీలను సీ గ్రేడ్‌గా గుర్తించాలన్నారు.

సీజినల్ వ్యాధులను తరిమికొడదాం : ''వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన నివేదికలో అనంతపురం మునిసిపాలిటీతో పాటు రూరల్, ఆత్మకూరు, కూడేరు, పెనుకొండ, బుక్కరాయసముద్రం, కదిరి తదితర 42 ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ ప్రాంతాల్లోని ప్రజలను కాపాడే బాధ్యతను మనదే'' అని డీపీఓ చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అందించిన జాబితాను ప్రతి ఒక్కరికి అందించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అనంతపురం పంచాయతీ కార్యలయం ఏఓ నాగరాజు, డీఎల్‌పీఓ బాషా, ధర్మవరం డీఎల్‌పీఓ జయరాం, పెనుకొండ డీఎల్‌పీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వర్షం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా మోస్తరుగా వర్షాలు కొనసాగుతున్నాయి. శుక్ర, శనివారం కూడా కొన్ని మండలాల్లో చెప్పుకోదగ్గ వర్షం కురవగా మరికొన్ని మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. శుక్రవారం అత్యధికంగా 10.7 మి.మీ, శనివారం 4.7 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. తలుపులలో 68.8 మి.మీ, ముదిగుబ్బలో 55.2 మి.మీ భారీ వర్షం కురిసింది. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు మంచి సమయమని శాస్త్రవేత్తలు, అధికారులు తెలిపారు.

Real Estate

HOUSE FOR SALE

■ **ATP, ఆదర్శనగర్‌లో 5 సెంట్ల స్థలంలో** 2 పోర్షన్లు కల్గిన ఇల్లు అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కూడా కలదు. డైరెక్ట్‌గా సంప్రదించండి (నో బ్రోకర్స్) 9985958360. [A-597604]

అమ్మకమునకు కలదు

■ **కదిరి టౌన్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఎకరా** 15 సెంట్లు ఖాళీ జాగా ప్రస్తుతము 10 వేలు బాడుగ వచ్చుచున్నది. షెడ్‌తో సహా అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9440017327. [A-8477]

PLOTS FOR SALE

■ **ATP, బైపాస్ రోడ్డులో సాక్షి ఆఫీస్‌కు 2 కి.మీ.** MBBS కాలేజ్‌కు ఎదురుగా, కార్బన్ సెల్ ఫోన్ కంపెనీకి ఆనుకొని ఇంటి స్థలాలు (అన్ని డవలప్‌మెంట్స్‌తో) అమ్మబడును. 33x40. సెల్ : 9490064544. [A-3336]

■ **DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA** మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్రదించండి: **7676100009, www.royalprovince.com** [WB-20143]

బ్రిక్స్ ఫ్యాక్టరీ అమ్మబడును

■ **రాప్తాడు మండలం, రామనేపల్లి దగ్గర,** నేషనల్ హైవేకి దగ్గరలో 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లైట్ వెయిట్ (ప్లైయాష్) బ్రిక్స్ ఫ్యాక్టరీ, స్థలం + మిషనరీతో సహా అమ్మకంనకు కలదు. వివరాలకు సంప్ర॥ 9052656667. [A-3312]

TO-LET

■రుద్రంపేట రిలయన్స్ ఆఫీస్ Back side.14 cents Gowdon కలదు. Factory, ఇతర అవసరములకు బాడుగకు ఇవ్వ బడును. Con: 9908844099 [C-860771]

WANTED

■**స్థలము కావలెను.** అనంతపురం పట్ట ణానికి 4 కి.మీ లోపు 50 లేక 100 సెంట్ల క్లియర్ టైటిల్స్ గల స్థలము కావలెను. సంప్రదించండి సెల్: 93939 30066. [T-74]

Education

మహాలక్ష్మి ITI

■ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ **ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు** నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597606]

COMPUTER COURSES

■ M.S.Office, DTP, Tally. PGDCA, Auto Cad, C,C++Java,Oracle, •net & Web Designing, Sai Instituttе, 14/402, Kamalanagar, ATP, 9885738299. [A-3321]

నృత్య శిక్షణ

■ **భరతనాట్యం – కూచిపూడి శిక్షణ 4 సం॥** నుండి 40 స॥ వారి వరకు బ్రాంచ్‌లు రాంనగర్, సాయినగర్, పాతవూరు, జీసస్‌నగర్. సెల్ : 7032570886. [A-3295]

ACE SPOKEN ENGLISH

■**మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా** ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-2567]

EDUCATION

■**శ్రీ సర్వోదయ ITI అనంతపూర్‌లో** SC, ST, BC మైనార్టీలకు సివిల్, ఫిట్టర్ కోర్సులు ఉచితం, ఇతరులకు ఫీజ్, పాస్ అయిన వెంటనే ఉద్యోగావకాశం. ఫోన్: 9440202888 [NA-7187]

DMLT (ల్యాబ్ టెక్నీషియన్)

■**2 సం॥ కోర్సునకు గత 20 సం॥ల నుంచి** అద్భుత విజయాలు సాధిస్తున్న SEEDS పారామెడికల్ కాలేజ్ నందు 2017-18 సం॥నకు అడ్మిషన్స్ జరుగుతున్నవి. అర్హత: ఏదైనా ఇంటర్ పాస్, అర్హులైన SC, ST, BC, EBC మైనార్టీలకు స్కాలర్‌షిప్ గలదు. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సంప్ర॥ Dr. A. కేశన్న, SEEDS పారామెడికల్ కాలేజ్, కమలానగర్, ATP. Cell: 94402 55034, 73308 65311, Ph: 08554-220110. [A-3332]

Services

రిపేరి & ట్రైనింగ్

■అన్ని రకముల ల్యాప్‌టాప్స్, సెల్ ఫోన్స్, A/c లు ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్స్, ఇన్వర్టర్లు, గీజర్స్ మొ॥నవి రిపేరి చేయబడును & ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: 9502908608. [A-597612]

బైబిల్ సందేశం

■**లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల** నిమిత్తము మృతి పొందెను, సమాధిచేయబడెను. లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. 1వ కొరింథి 15:3-4. బైబిల్ బ్రదర్ జాన్‌బాబు, సెల్: 9912289290. [A-597613]


COMPUTERS



GOLD FINANCE

■**Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు** సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబ డును. మరియు మీపాత బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

BUSINESS OFFER



■**నెలకు అధిక ఆదాయం.** ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-170]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

బిస్మిల్లా మ్యారేజ్ బ్యూరో

■**నూర్‌భాషా, దూదేకుల మరియు ఇస్లామిక్** కులాలకు 1వ మరియు 2వ సంబంధములు ఉచితముగా చూడబడును. సంప్ర: అబ్దుల్ రజాక్, గుంతకల్లు. సెల్: 8247589059, 9494223956. [A-8492]

పిండిమిషన్లు అమ్మబడును

■**మా వద్ద గుజరాత్ పిండిమిషన్లు మెగా, చౌదరి,** లినోవా, సబ్‌కో కంపెనీలకు సంబంధించిన పిండిమిషన్లు & 14'', 16'', 18'' రాళ్ళు లభించును. శ్రీ అన్నపూర్ణ ఏజెన్సీస్, Opp. పాత క్రిష్ణ టాకీస్, అనంతపురం. సెల్: 9849725822. [A-3297]

పుట్టగొడుగుల పెంపకం మష్రూమ్ డీలర్‌షిప్

■పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లైయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-617201]

HELTHCARE



మొలలు & ఆస్తమా, అలర్జి

■**ఫిషర్, పిస్టలా, నూతి (ఆపరేషన్ లేకుండా తక్కువ** ఖర్చుతో) దీర్ఘకాల అస్తమా, అలర్జీ శాశ్వత నివారణ. Dr. P.Md. షఫీవుల్లా, B.Sc., B.E.M.S., లిమ్రా క్లినిక్, పోలీస్ కాంప్లెక్స్ దగ్గర, ATP. 9063061786. [A-597599]


AYURVEDIC



అమూల్య కేరళ ఆయుర్వేదం

■ **స్పైనల్ కేర్ స్పెషలిస్ట్ Dr. B.M. జేకబ్, BAMS (కేరళ)** గారు ప్రతి నెల రెండవ ఆదివారం అమూల్య కేరళ ఆయుర్వేదం, అనంతపురం నందు విచ్చేస్తున్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 08554-221110, 9440785957. [A-3011]

RHEUMATOLOGY



■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలి జిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటా లజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

Wanted

WANTED

■**అనంతపురం నందు పనిచేయుటకు సెక్యూరిటి** గార్డ్స్ కావలెను. 5.6'' ఎత్తు. 10th పాస్/ఫెయిల్, ATP టౌన్ వాసులకు మాత్రమే. జీతం + ESI, P.F. అదనం. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-597610]

■ **ATP, పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు పంపు** బాయ్స్ & గర్ల్స్, 2 వీలర్ ఆయిల్ ఛేంజ్ చేయుటకు కావలెను. జీతం : 6 వేలు. Q: 10th పాస్. లోకల్ వారు మాత్రమే. సంప్ర: 7396778592, 9966712249. [A-597611]

■ **ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్** చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ **హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు** నర్సులు,అయాలు,అటెండర్లు కావలెను.వ యస్సు: 20-45 సం॥, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు** లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్ల ల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ **ప్రముఖ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయు** టకు తెలుగులో మంచిగా మాట్లాడగల లేడీ టెలికాలర్స్ కావలెను. జీ: 10-30వేలు+ ఇన్సెంటివ్స్. ఫోన్: 9121616953. [H-693569]

■ **ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు** Field Officers, ASO, Security Guards స్త్రీ / పురుషులు కావలెను. మంచిజీతం, PF+ESI, భోజన వసతి కల్పించబడును. 9052504163. [T-2703]

■ **ఉపాధి అవకాశాలు** : 10th, Inter, డిగ్రీ, ITI డిప్లొమా, ఒకేషనల్ చదివిన 30 సం॥లోపు వారు కావలెను. స్త్రీ/పు లకు ఉద్యోగ అవకాశాలు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 9866583647 [M-855893]

■ **A well reputed educational group** require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■**అనంత న్యూస్ దినపత్రికలో పట్టణ, మండలాల్లో** విలేకర్లు కావలెను. సంప్ర: న్యూ మమత హోటల్ ఎదురుగా, అనంతపురం. ఇంటర్వ్యూ తేది : 28-08-2017, సెల్ : 9490391626 [A-2570]

■**Wanted Experienced Primary** School Lady Co-ordinator, Qualified Lady Biology Teacher and Primary Mother Teachers & Immediately. Contact : Yasoda Concept School, Dharmavaram. Cell: 9391218899, 8328193827. [A-2569]

■**అనంతపురం నందు జాబ్ చేయుటకు** టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచింగ్ ఫ్యాకల్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్, ANM, GNM, వార్డెన్స్, ట్యూటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్స్, Tally అకౌంటెంట్స్ అర్జెంటుగా కావలెను & చదువు లేనివారికి హౌస్ కీపింగ్, ఆయాలు, ఆఫీస్ బాయ్స్ కావలెను. సెల్: 8297269022, 8297196353. [A-8476]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు అనంతపురం టౌన్, ధర్మ వరం, తాడిపత్రి, హిందూపురం, గుంత కల్లు, కదిరిలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటి వ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆8096185999, 8367556999 [B-586]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



రక్తమో..జగన్నాథా!

- గర్భసంచి ఆపరేషన్ కోసం వచ్చిన వృద్ధురాలు
- రక్తం ఇప్పిస్తానని రూ.1500 వసూలు చేసిన యువకుడు
- పత్తాలేకపోవడంతో లబోదిబోమంటున్న వైనం

అనంతపురం మెడికల్:

వైద్యం కోసం వచ్చిన ఓ వృద్ధురాలు 'రక్తం' కోసం అవస్థలు పడుతోంది. ఆపరేషన్ చేయాలంటే తప్పనిసరిగా రక్తం ఉండాల్సిన నేపథ్యంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో లబోదిబో అంటోంది. చివరకు ఓ యువకుడికి డబ్బులు ఇచ్చి మోసపోయింది. వివరాల్లోకి వెళితే.. తాడిపత్రి మండలం ఎర్రగుంట్లకు చెందిన చెన్నమ్మ (70)కు గర్భసంచి సమస్య రావడంతో ఇటీవల సర్వజనాస్పత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు గర్భ సంచి తొలగించాలని చెప్పారు. ఆమెకు రక్తం తక్కువగా ఉండడంతో నాలుగు బాటిళ్లు అవసరమని తేల్చారు. అనంతరం ఆమెను గైనిక్ వార్డు (ఈఎన్‌టీ వార్డు వద్ద)కు రెఫర్ చేశారు. ఈ క్రమంలో ఆమెకు వైద్య సేవలు అందడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోంది. వాస్తవానికి అడ్మిషన్‌లో ఉన్న కేసుల విషయంలో రక్తం అవసరమైతే ప్రభుత్వ రక్త నిధి కేంద్రం నుంచి అందించాలి. వైద్య సిబ్బంది ఈ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఎవరూ ఆమెను పట్టించుకున్న దాఖలా లేదు. ఈ క్రమంలో ఓ యువకుడు అదే వార్డు వద్ద ఓ రోగితో రూ.300 ఇప్పించుకుని కళ్లజోడు తెచ్చిచ్చాడు. ప్రస్తుతం చెన్నమ్మకు రక్తం అవసరం కావడంతో ఇప్పిస్తానని ఇటీవల రూ.1500 వసూలు చేశాడు. నమ్మి సొమ్ములిస్తే పత్తా లేకుండాపోయాడు. దీంతో శనివారం కుమార్తెను వెంటబెట్టుకుని సూపరింటెండెంట్ డాక్టర్ జగన్నాథ్ చాంబర్‌కు వచ్చింది. కానీ ఆయన అందుబాటులో లేకపోవడంతో సీసీ కెమెరా పుటేజ్‌ను పరిశీలించారు. డబ్బులు తీసుకున్న వ్యక్తి ఆనవాళ్లు సరిగా కన్పించకపోవడంతో వార్డుకు వెళ్లిపోయింది. ఇదిలావుండగా అడ్మిషన్‌లో ఉన్న రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయో పర్యవేక్షించే వారే కరువవుతున్నారు. ఈ క్రమంలోనే కొందరు దోపిడీకి గురవుతున్న పరిస్థితి తలెత్తుతోంది.



సీసీ టీవీ పుటేజి పరిశీలిస్తున్న బాధితురాలు

గోపాలమిత్రలకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశులు

అనంతపురం అగ్రికల్చర్: న్యాయపరమైన డిమాండ్ల సాధనకు సమ్మెలో వెళ్లిన పాపానికి గోపాలమిత్రలను తొలగించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈఎస్.వెంకటేశులు డిమాండ్ చేశారు. విధుల్లోకి తీసుకోవాలనే డిమాండ్‌తో స్థానిక పశు శాఖ, డీఎల్‌డీఏ కార్యాలయాల ఎదుట గోపాలమిత్రలు 8వ రోజు శనివారం కూడా ధర్నా కొనసాగించారు. ధర్నాలో సీఐటీయూ నాయకులు వెంకటనారాయణ, నిరుద్యోగ ఐక్యవేదిక నాయకుడు రాము, అసోసియేషన్ నాయకులు వెంకటేశులు, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పుణ్యకార్యం

అనంతపురం సెంట్రల్: వినాయకచవితి వేడుకలను పురస్కరించుకుని శనివారం పీటీసీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్‌లోని రాష్ట్రీయ వికాస్ విహార్ సేవాసమతి, నాల్గో రోడ్డులోని స్పందన డిజేబుల్, స్పీచ్ హియరింగ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నీటి వ్యాపారంపై స్పెషల్ డ్రైవ్

అనంతపురం సెంట్రల్: జిల్లాలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా సాగుతున్న నీటి వ్యాపారంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తూనికలు కొలతల శాఖ సీఐ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా హిందూపురం ప్రాంతంలో ఇలాంటి వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎక్కడైనా తయారీదారుడి చిరునామా, ఎమ్మార్పీ ధర, ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నంబర్ లేకపోతే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రిజర్వేషన్లు లేని రోజులు రావాలి

అనంతపురం న్యూటౌన్: 2020 తర్వాత భారత దేశంలో రిజర్వేషన్లు ఉండవని, రిజర్వేషన్లు లేని రోజుల కోసం పోరాటం చేస్తున్నట్లు ఓసీ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సింగం సదాశివ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్యనారాయణ మృతికి సంతాపం

అనంతపురం న్యూటౌన్: జిల్లా నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆత్మకూరు సూర్యనారాయణ మృతి పట్ల ఆ సంఘం సభ్యులు రమేష్‌కాంత్, ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వచ్చే నెల 12న స్థానిక జయమణెమ్మ కల్యాణ మండపంలో సంతాప సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

29న కలెక్టరేట్ ఎదుట దీక్ష

అనంతపురం ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దుకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపడుతున్నట్లు శనివారం రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందు, రామన్న ఓ ప్రకటనలో తెలిపారు.

మానవహక్కుల కమిషన్ రాష్ట్ర కన్వీనర్‌గా జాకీర్ హుస్సేన్

అనంతపురం రూరల్: అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర కన్వీనర్‌గా జిల్లా వాసి జాకీర్ హుస్సేన్‌ను నియమిస్తూ శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన తెలుగు రాష్ట్రాల కార్యవర్గ సమావేశంలో నిర్వహించిన ఓటింగ్ పద్ధతిలో అత్యధిక మంది మద్దతు తెలపడంతో ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఎంపిక చేస్తూ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు షేక్‌గౌస్ నియామక పత్రాలను అందజేశారు.

పుస్తకాల వితరణ



పుస్తకాలను అందజేస్తున్న మాజీ ఎంపీ వెంకట్రామిరెడ్డి

అనంతపురం కల్చరల్: అనంత వెంకట్రామిరెడ్డి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో శనివారం మాజీ ఎంపీ వెంకట్రామిరెడ్డి పాల్గొని చిన్నారులకు ఉచితంగా పుస్తకాలను అందించారు. స్థానిక అశోక్‌నగర్‌లో జరిగిన గణేశ్ ఉత్సవాల్లో విశ్రాంత ఉపాధ్యాయులు పాండురంగయ్య శెట్టి 10వ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఎంపీ చేతుల మీదుగా చిన్నారులకు అందించారు. అలాగే నిత్య ప్రసాదం కోసం 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. నాగభూషణం, రమేష్‌బాబు, నాగరాజారెడ్డి, మిలటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వీసీ పదవి ఎస్టీలకు కేటాయించాలి

అనంతపురం అగ్రికల్చర్: జేఎన్‌టీయూ వైస్ చాన్స్‌లర్ (వీసీ) పదవిని ఎస్టీ వర్గానికి కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.హరిరామ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి, విద్యుత్‌శాఖ ఏడీఈ వీఎం రవిశంకర్ శనివారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

అనంతపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 'నవరత్నాలు' పథకాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆదివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అనంతపురం అర్బన్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నదీం అహ్మద్ తెలిపారు. పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ల కన్వీనర్లు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రోగ్రాం ఆఫీసర్లతో డీఎంహెచ్ఓ సమీక్ష

అనంతపురం మెడికల్: ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ శనివారం తన చాంబర్‌లో ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 31లో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సీ స్థాయిలో ఓపీ, వైద్యుల హాజరును పర్యవేక్షించాలన్నారు. జ్వరాలపై ప్రత్యేక సమీక్షలు చేసి పీహెచ్‌సీల పనితీరును మెరుగు పర్చాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, అనిల్‌కుమార్, డీఐఓ పురుషోత్తం, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ



పింఛన్‌ను అందజేస్తున్న లక్ష్మీరెడ్డి

అనంతపురం రూరల్: ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సంస్థ అధ్యక్షుడు సాధిక్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డిలు వైఎస్ జగన్ పింఛన్‌ను పంపిణీ చేశారు. చంద్రబాబు నగర్‌లో వృద్ధులు, వితంతువులకు దాదాపు 100 మందికి ప్రతి నెల రూ.100 చొప్పున పింఛన్‌ను అందజేస్తున్నట్లు సంస్థ నిర్వాహకుడు తెలిపారు. సంస్థ సభ్యులు మస్తాన్, మహబుబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌పోస్ట్ పోలీసుల చొరవ

అనంతపురం మెడికల్: అనారోగ్యంతో బాధపడుతూ అనాథలా సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరింది. ఔట్‌పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ త్రిలోక్ చొరవతో కన్నబిడ్డలకు దగ్గరైంది. వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా సంజామల మండలానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉండేది. గుర్తించిన స్థానికులు గత నెల 30న సర్వజనాస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఎవరూ లేని అనాథలా గడుపుతుండేది. ఈ విషయం ఔట్‌పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ త్రిలోక్‌కు తెలియడంతో సదరు మహిళ ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఎట్టకేలకు ఓబుళమ్మగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో శనివారం ఆస్పత్రిలోని ఎఫ్ఎస్ వార్డుకు వచ్చి ఆమెను స్వగ్రామానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

గణేశ్ ఉత్సవాల్లో అపశ్రుతి

- విద్యుత్ తీగ తగిలి బాలుడు మృత్యువాత
- శోకసంద్రంలో కందుకూరు గ్రామం

అనంతపురం సెంట్రల్ : గణేశ్ ఉత్సవాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. అందరూ పండుగ సంబరాల్లో తేలి ఉండగా గణేశ్ విగ్రహం వద్ద ఆడుకుంటున్న బాలుడిని విద్యుదాఘాతం రూపంలో మృత్యువు కబళించింది. ఈ హఠాత్పరిణామంతో కందుకూరు గ్రామం శోకసంద్రంగా మారింది. వివరాల్లోకెళితే... అనంతపురం రూరల్ మండలం కందుకూరుకు చెందిన నారాయణస్వామి కుమారుడు నిఖిల్ (13) శనివారం సాయంత్రం వినాయకుడి విగ్రహం వద్ద ఆడుకునేందుకు వెళ్లాడు. అక్కడ విద్యుత్ వైరును గమనించకుండా తాకడంతో నిఖిల్ విద్యుదాఘాతానికి గురై కుప్పకూలాడు. వెంటనే గ్రామస్తులు హుటాహుటిన అనంతపురం సర్వజనాస్పత్రికి తీసుకురాగా అప్పటికే నిఖిల్ మృతిచెందాడు. ఈ ఘటనతో కందుకూరులో విషాదఛాయలు అలముకున్నాయి. ఒక్కగానొక్క కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లి తట్టుకోలేకపోయింది. కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రిలోను, గ్రామంలోను మిన్నంటాయి. ఇటుకలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.



మృతి చెందిన చిన్నారి నిఖిల్

వెండితెర — తెలుగు/హిందీ/ఇంగ్లీష్

అనంతపురం

ఎస్వీ సినీమాక్స్	జయ జానకీ నాయక
గౌరి	ఫిదా
నీలిమ	అమీ తుమీ
త్రివేణి	వివేకం
తరంగణి	ఆనందోబ్రహ్మ
తేజస్విని	ఏ జంటిల్మన్
శాంతి	నేనే రాజు నేనే మంత్రి
సుధ	జయ జానకీ నాయక
గాయత్రి	వీఐపీ 2
గంగ	అర్జున్‌రెడ్డి
గౌతమి	లై



సాక్షి
అనంతపురం | ఆదివారం |
ఆగస్టు | 27 | 2017

Portal Updates:
www.sakshieducation.com
- IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
- IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
- UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘ప్లానింగ్ అండ్ ద పూర్’ గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam





మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో ‘లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)’ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. ‘బాంబే ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. ‘దీర్ఘదర్శి ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ''Planned Economy of India''ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. ‘ప్లానింగ్ అండ్ ద పూర్’ అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. ‘కిసాన్ క్రెడిట్ కార్డ్’ పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హాక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. ‘వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది’ అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షలో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



మదర్ థెరిస్సా బాటలో నడుద్దాం


హాజరైన ప్రజలు


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

అనంతపురం కల్చరల్:

సేవా కార్యక్రమాలతో ప్రపంచానికి మదర్‌థెరిస్సా సరికొత్త వెలుగులను అందించారని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. అమ్మ సంస్థ తరపున చేపడుతున్న సామాజిక సేవలు అభినందనీయమని కొనియాడారు. మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా అమ్మ సంస్థ తరిమెల రమణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను ఎస్పీ, సీనియర్ న్యాయవాది శైలజ, ఆచార్య హేమచంద్రారెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత కొడుకులు, బంధువులే వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వదిలించుకుంటుంటే.. తరిమెల రమణారెడ్డి వంటి వారు అనాథల పట్ల చూపుతున్న కరుణ వెలకట్టలేనిదన్నారు. తమ పరిధిలో అనాథలకు సేవలందిస్తున్న వారికి అండగా నిలుస్తామన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పలు వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లోని 300 మందికి నూతన వస్త్రాలు, రైస్ కుక్కర్లతో పాటు నిత్యావసర వస్తువులను ఎస్పీ చేతుల మీదుగా అందించారు. అనంతరం అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో కాపు జాక్ నాయకులు భవానీ రవికుమార్, హర్ష, ఆదరణ శైలజ, కృష్ణారెడ్డి, ప్రమీళమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత నిమజ్జనమే ధ్యేయం

అనంతపురం సెంట్రల్: ప్రమాదరహిత వినాయక నిమజ్జనమే ధ్యేయంగా ఉత్సవ కమిటీలు, పోలీసులు పని చేయాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఐదోరోజైన మంగళవారం అనంతపురం, కదిరి, తాడిపత్రి, ఏడో రోజు హిందూపురం ప్రాంతాల్లో నిమజ్జన వేడుకలు జరుగుతాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత డీఎస్పీలు జారీ చేసిన సీరియల్ నంబరును ఊరేగింపు వాహనానికి కనిపించే విధంగా అతికించుకోవాలని పేర్కొన్నారు. రాజకీయంగా ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని సూచించారు. త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగితే వెంటనే డయల్ 100, 99898 19191 నంబరుకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి జాతీయ క్రీడా సంబరాలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లాలోని క్రీడాకారులకు శుభవార్త. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్), ఆర్డీటీ సంస్థలు ఆదివారం నుంచి ప్రత్యేక క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నాయి. డీఎస్ఏ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జిల్లాస్థాయిలో బాక్సింగ్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉండగా.. ఆర్డీటీ ఆధ్వర్యంలో అనంత క్రీడా గ్రామంలోని అకాడమీలకు చెందిన 170 మంది క్రీడాకారులను భాగస్వాములను చేసి క్రికెట్, యోగా, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. 170 మంది క్రీడాకారులను 11 మంది సభ్యులతో కూడిన 17 జట్లుగా విడగొట్టి వారిని అన్ని క్రీడల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారుల పేర్లను ఆయా జట్లకు కేటాయించి వారికి మూడు రోజులు పోటీలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ప్రతిరోజు జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించి వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరచిన ఉత్తమ క్రీడాకారులను రోజుకు ముగ్గురు చొప్పున సత్కరించనున్నారు.

సత్కారం అందుకుంటున్న వారి వివరాలు

నేడు : డాక్టర్ అక్బర్ సాహెబ్ – టేబుల్ టెన్నిస్, ప్రకాష్–ఫుట్‌బాల్, ముద్దుకృష్ణ–అథ్లెటిక్స్

రేపు : అబ్దుల్ రజాక్–టెన్నిస్, చంద్రమౌళి–షట్టిల్, మునీర్‌బాషా–హాకీ

మంగళవారం : నరేష్–వాలీబాల్, విశ్వనాథచౌదరి–కబడ్డీ, శ్రీకాంత్‌రెడ్డి–బాస్కెట్‌బాల్

ర్యాలీ

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 29న ఉదయం టవర్‌క్లాక్ నుంచి డీఎస్ఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పెద్ద ఎత్తున హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం

నీటిమట్టం	: 1620.28 అడుగులు
ఇన్‌ఫ్లో	: 12969 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 850 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 58.980 టీఎంసీలు

గత ఏడాది

నీటిమట్టం	: 1617.89 అడుగులు
ఇన్‌ఫ్లో	: 8532 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8878 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.700 టీఎంసీలు



నీళ్ల బిందెతో 100 బస్కీలు




పెద్దవడుగూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి అనే 65 ఏళ్ల వృద్ధుడు నిండు బిందెను ఒంటి చేత్తో ఎత్తుకొని వంద బస్కీలు తీసిన సంఘటన అందరినీ అబ్బురపరిచింది. వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలోని కోట వీరభద్రస్వామి ఆలయం వద్ద శనివారం ఆయన బస్కీలు తీసి పలువురిని ఆశ్చర్యపరిచారు. పాండురంగారెడ్డిని చూడటానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

- పెద్దవడుగూరు:

బహురూపాయ.. గణాధిపాయ


అమరాపురంలోని వినాయక నగర్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు


బుక్కపట్నంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ...


1800 పైనాపిల్ కాయలతో రూపుదిద్దుకున్న అనంతపురం కోవూర్‌నగర్‌లోని వినాయకుడు


ధర్మవరంలోని యాదవవీధిలో ఆకట్టుకుంటున్న గొర్రెల కాపరి గజాననుడు


కనగానపల్లి మండలం మామిళ్లపల్లి మార్కెట్‌లో కొలువుదీర్చిన 15 అడుగుల విఘ్నాధిపతి


రాయదుర్గంలోని నేతాజీరోడ్డు తారాజిన్నా ఎదురుగా రథం లాగుతున్న గణనాథుడు

గ్రామగ్రామాన ఆధ్యాత్మిక శోభ... పార్వతీనందనుడి రాకతో పులకించిన భక్తజనం... ఆది పూజల దేవుడు... అబాల గోపాలానికి ఆరాధ్యుడై.. భక్త జనకోటిచే కీర్తింపబడుతూ గణనాథుడు వాడవాడలా కొలువుదీరి విశేష పూజలు అందుకుంటున్నాడు. వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో గజకర్ణుడు కొలువుదీరాడు. వక్రతుండడు బహురూపాల్లో దర్శనమిస్తున్నాడు. ఎటు చూసినా.. కోలాహలమే.. గౌరీనందనుడి నామస్మరణతో వాడవాడలూ హోరెత్తిపోతున్నాయి. విఘ్నాలు తొలగించి.. కష్టాల నుంచి తమను గట్టెక్కించాలంటూ అవిఘ్నాధిపతిని కోరుకుంటూ విశేష పూజల్లో జిల్లా వాసులు పాల్గొంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్,అనంతపురం


అనంతపురంలోని వేణుగోపాల్‌నగర్‌లో కొలువుదీరిన వినాయకుడు



అనంతపురం కురుబ వీధిలో ఏర్పాటు చేసిన భక్త తుకారం వినాయకుడు


అనంతపురంలోని పాతూరు ఆసార్ వీధిలో 700 డజన్ల గాజులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాథుడు



అనంతపురం సున్నపుగేరులోని డీజే (దువ్వాడ జగన్నాథం)



అనంతపురం సప్తగిరి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో కదిలే బొమ్మల ప్రదర్శన


అనంతపురం 3వ రోడ్డులో కొలువు దీరిన వినాయకుడు


గుంతకల్లులోని చైతన్య థియేటర్ వద్ద ఫేస్‌బుక్ వినాయకుడు


అనంతపురం మారుతీ నగర్ 3వ క్రాస్‌లో


అనంతపురం1వ రోడ్డులో..



కమలానగర్‌లో జీఎస్‌టీ వినాయకుడు


ఉరవకొండలోని పార్కు ఆంజనేయస్వామి ఆలయం వద్ద జడ్జి వేషధారణలో కొలువుదీరిన వినాయకుడు


కళ్యాణదుర్గంలోని మారెంపల్లి కాలనీలో శంఖు ఆకారంలో...


హిందూపురంలోని త్యాగరాజనగర్‌లో..


అనంతపురంఉమానగర్‌లో ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు


రామ్‌నగర్‌లో షవర్ వినాయకుడు